
# పుత్రప్రేమ

ఎల్.వి.వి. సత్యనారాయణ



"మాలతి పట్ల ఆమె భర్త కరుణాకర్ కొంత కాలంగా విముఖత ప్రదర్శిస్తోన్నట్టు కోర్టు వారికి మనవి చెశాను. భార్యా భర్తలకు సంసార సంబంధమైన తగాదాలు వచ్చినట్టు ఇరుగు పొరుగు వారి సాక్ష్యులు కోర్టు వారికి మనవి చేశాను. భార్యా భర్తలకు సంసార సంబంధమైన తగాదాలు వచ్చినట్టు ఇరుగు పొరుగు వారి సాక్ష్యాలు కోర్టు వారికి సమర్పించారు. మూడు సంవత్సరాలు బాబుకి తల్లి లేకుండ పోతుందని కూడా కరుణాకర్ ఆలోచించ లేదు. మాలతి పరాకుగా ఉన్నప్పుడు మెట్ల మీద నుండి నెట్టి చంపేశాడు. "లాయర్ సౌజన్య చేతి వ్రేలు బోనులో నిలబడిన ముద్దాయిని చూపిస్తోంది.

యువరానర్! భార్య చచ్చిపోతే భర్తనూ, భర్త చచ్చిపోతే భార్యనూ అనుమానించడం సహజం! "లాయర్ సౌజన్య ఒకసారి కోర్టు హాలులోకి హుందాగా చూచి," అనుమానాస్పద పరిస్థితుల్లో......" అంది.

హాలులో ప్రేక్షకులు దీర్ఘంగా నిట్టూర్చారు.

న్యాయమూర్తి ఆమె వాదన వింటూన్నాడు.

నగరంలో సంచలనం కలిగించిన ఒక గృహిణి మరణం గురించి సెషన్స్‌లో విచారణకు వచ్చింది. ఆమె మెట్ల మీద నుండి దొర్లిపడి మరణించింది. పోస్ట్ మార్టం రిపోర్ట్‌లో తలకు బలంగా గాయం తగిలినట్టు నిర్ధారణ అయింది. మెట్ల అంచులు చిన్న మెదడుకు తగిలి ఆమె స్పృహ కోల్పోయి ఉండాలని ఆ దశలోనే మాలతి మరణించి ఉండాలనీ పోలీసు సర్జన్స్ అభిప్రాయపడ్డారు.

మాలతి సహజంగా మరణించి ఉండదనీ కల్పించిన మరణం అయి వుండాలనీ మాలతి తరపు బంధువు లు కేసు వేశారు.

సివిల్ కోర్టు నుండి కేసు సెషన్స్‌కి బదిలీ అయింది. మామూలుగా ముగిసిపోనున్న మాలతి మరణానికి హత్య రంగు వచ్చేసింది.

మాలతి తండ్రి రాఘవయ్య పుణ్యమా అంటూ క్రిమినల్ కేసు నగరంలో సంచలనాత్మకంగా పరిణమించింది. హతురాలి తరఫున లాయర్ సౌజన్య వాదిస్తూండడంతో కేసు ఆసక్తికరమైన మలుపులు తిరుగుతోంది.

కరుణాకర్ తల వాల్చుకుని నిలబడ్డాడు.

అతడికి కోర్టు వాదనా అనేస్పృహ లేదు. తన ఆలోచనాతరంగాల్లో తాను కొట్టుకు పోతున్నాడు. కరుణాకర్ ఆలోచనలు బాబు దగ్గరఆగాయి.

బాబూ... వాడికి మూడేళ్ళే కాని... వాడితో మూడు జన్మల నుండీ అనుబంధం ఉన్నంత అపేక్ష పెంచేసుకున్నాడు తాను.

కంపెనీ నుండి ఇంటికి రాగానే వాడే ఎదురు వస్తాడు.

మాలతి ఇంటి పనిలో ఉంటుంది.

"అమ్మా! నాన్నగారు", అంటాడు బాబు అంటూనే మెట్లు దిగుతాడు.

తనకి గుండెలు గుబగుబలాడతాయి. వాడు మెట్ల మీద నుండి జారిపడతాడేమో!

వాడు తన ప్రాణం; వాడికేమైనా అయితే తాను తట్టుకోగలడా?

మాలతి వాడివి కాస్త కంటికి కనిపెట్టి ఉండవచ్చు కదా; బాబు తన కోసం ఎదురు తెన్నులు చూస్తూండటం తనకు ముచ్చటగావే వుంది కానీ... వాడు కంగారుగా మెట్లు దిగి రావడం తనకు ఆవేదన కలిగిస్తుంది.

మేడ మీంచి గదికి మెట్లు కట్టినప్పుడు మేస్త్రీలు చిన్న పొరపాటు చేశారు. వాలు తక్కువ పెట్టేశారు. మెట్లు దిగేటప్పుడు కాస్త జాగ్రత్త పాటించాలి. పెద్ద వాళ్ళకే ఆ రకంగా ఉన్నప్పుడు పిల్లవాడు ఎంతో జాగ్రత్తగా దిగాలి?

"మాలతీ; కంపెనీ నుండి నేను తిరిగి యింటికి వచ్చే సమయం ఉజ్జాయింపుగా నీకు తెలుసు కదా; ఆ సమయానికి నీవు కింద గదిలో ఉండు బాబును కూడా నీ దగ్గరే ఉంచుకో; వాడికి మెట్లు దిగే పని ఉండదు!' అన్నాడు కరుణాకర్.

మాలతి చీదరింపుగా చూచింది.

కాష్టం రగులుకోవడానికి ఆ చూపే కారణం!

"ఏమిటి నాన్నగారూ!" అడిగాడు బాబు.

వాడలా పిలుస్తూంటే కరుణాకరానికి మనసంతా ఉప్పొంగిపోతుంటుంది. వచ్చీ రాని ముద్దు మాటలతో బాబు నోట యింత అమృతధార ఉన్నదని ఎంత ఆలస్యంగా తెలిసి వచ్చింది?

"ఏముంది? తప్పు చేసేది మను! చీవాట్లు కాచేది నేను! నువ్వు మేడ ఎక్కకు కిందే వుందు?" అంది మాలతి.

అర్థం కానట్టు చూశాడు బాబు.

"మాలతీ! వాడికి ఏం తెలుస్తుంది! మంచి ఏదో చెడు ఏదో - మనమే నేర్పుకోవాలి? కాస్త ఎదిగే వరకూ మనం ఓపిక పట్టాలి!" అన్నాడు కరుణాకర్.

చేతులు చప్పుడయ్యేలాగా చరచి నమస్కారం పెట్టింది మాలతి.

"బాబూ! మీ ఓపికకూ మీకూ జోహార్లు! నాకంత ఓపిక లేదు!" అంది.

కరుణాకర్ మనసు చివుక్కుమంది. తానన్న దాంట్లో తప్పేముంది? బాబు క్షేమం దృష్ట్యా ఆ రకంగా మాట్లాడకూడదా! ఆ మాటకి వస్తే బాబు మీద తన కంత ప్రేమ ఉందో తల్లిగా మాలతికి కూడా అంతా వుండాలి కదా!

అయినప్పటికీ కరుణాకర్ లేని ఓపిక తెచ్చుకున్నాడు.

"రెండో ఇష్యూ సిద్ధమవుతోంది. నువ్వు ఆ రకంగా కోపం పెంచుకోవద్దు. పుట్టబోయే బిడ్డ మీద తల్లి మానసిక భావాలు అచ్చవుతా యట!" మాలతి పెదిమ విరచింది.

"విశ్వనాథంగారు! మీ జ్ఞాపక శక్తి అమోఘమండీ!"

"అవునండి! మన బుర్రలో ఒకసారి పడిందంటే చచ్చినా మర్చిపోను!"

"కాని తమరు నా దగ్గర పుచ్చుకొన్న బాకీ మాట మర్చిపోతున్నారు!"

"భలే వారే! అది జేబులో పడింది—బుర్రలో కాదుగా! వస్తా!"

— పి. సునీల్

తల్లి మొహంలోకి నిర్మలంగా చూశాడు బాబు. తరువాత తండ్రి వైపు తిరిగి, "నాన్నగారూ! నాకు మూడు చక్రాల సైకిలు కొని పెట్టరా!" అన్నాడు.

"వద్దు... సైకిలు మీద పెట్టే ఆరువందల రూపాయిలూ ఉంటే మంచిది పట్టు చీర వస్తుంది! వద్దండి... కొనవద్దు...!"

మాలతి హాస్యానికంటూందేమో అనుకున్నాడు కరుణాకర్.

కాదు! ఆమె మొహం గంభీరంగావే వుంది.

బాబు మొహంలో అయోమయంగా చోటు చేసుకోవడం గ్రహించాడు కరుణాకర్.

"నీకు కావాలంటే పట్టు చీరకో ఆరు వందలు తీసుకోవచ్చు కదా, వాడు కావాలనుకుని ఏడిచే వస్తువు కోసం నువ్వు పోటీ పడకూడదు! రేపే తీసుకో డబ్బు..."

మాలతి అక్కడి నుండి వెళ్ళిపోయింది.

బాబును ఎత్తుకున్నాడు కరుణాకర్.

మాలతి ఆ రాత్రి ముభావంగా గడిపింది. తెల్లవారాక కరుణాకర్ మూడు చక్రాల సైకిలు తీసుకు వచ్చాడు.

"తీసుకు వచ్చేశారా!" అంది మాలతి.

"ఆ! నీకు డబ్బు కూడా! ఇదిగో...... బాంకు లోంచి డ్రా చేశాను!" అన్నాడు కరుణాకర్.

బాబు మొహం వెలిగిపోయింది.

సైకిలు తొక్కడం మొదలు పెట్టాడు. కింది హాలులో బాబు సైకిలు తొక్కుకుంటూ పోతూంటే కరుణాకర్‌కి చాలా సంతృప్తిగా వుంది. సంపాదన కొక అర్థం తన వాళ్ళు సుఖపడటంలో పరమార్థాన్ని వెత్తుక్కోవడమే!

ఆ రాత్రి మాలతి తగవు పెట్టేసింది.

"నా మాటంటే మీకు ఖాతరు లేదు! ఒక్క మాటను కూడా మీరు మన్నించకపోతే రేపు ఆ కుర్ర వెధవ నన్నేం ఖాతరు చేస్తాడు?" అంది మాలతి.

బాబు నిద్రపోతున్నాడు.

"అదేమిటి మాలతీ! నువ్వు చిన్న వాడితో పోటీ పడతావు! వాడు నీ కొడుకు కాడా!! పరాయి బిడ్డతో వాదం వేసుకున్నట్టు వేసుకుంటున్నావు! నో... నీ పద్ధతి నాకు నచ్చ లేదు." అన్నాడు కరుణాకర్.

మాలతి పెదిమలు బిగబట్టింది.

"అయితే నేను రేపే అబార్షన్ చేయించేసుకుంటాను. నా మాట మీద మీకు ఖాతరు లేకపోయిన తర్వాత ఇక పిల్లలను కని ప్రయోజనం ఏమిటి?"

కరుణాకర్ విచిత్రంగా చూశాడు.

మాలతి ప్రస్తుతం మాట్లాడుతూన్న విషయానికీ అబార్షన్‌కీ సంబంధం ఏమిటి? రెండో సంతానం పుట్టాక త్వరగా ఆపరేషన్ చేయించుకోవాలనుకుంటున్నాడు. మాలతి వ్యవహారం అంతా వ్యతిరేక వ్యవహారం!

"అబార్షన్ చేసుకుంటావా! వద్దు మాలతీ!" అన్నాడు కరుణాకర్!

"వద్దా...... అదేం కాదండి... నాకు యిక పిల్లలు వద్దనిపిస్తోంది!" అంది.

మాలతి గొంతు పెంచి.

కరుణాకర్ కిటికీలోంచి బయటికి చూశాడు.

చుట్టుపక్కల యిళ్ళలో దీపాలు వెలుగుతున్నాయి. ఒకటి రెండు ఇళ్ల కిటికీలు తెరచుకుంటున్నాయి. కరుణాకర్ సిగ్గుపడి పోయాడు. తమ యింటి వ్యవహారం వీధి కెక్కుతోంది.

"మాలతీ! ఎందుకరుస్తావు?"

"అరవక... ఏం చేయమంటారు? పిల్లలను కనడం నా యిష్టమా! మీ యిష్టమా! నేను కనలేనని చెబుతూంటే ఎందుకు బలవంత పెడతారు? నాకు యిష్టం లేదు. అంతే!" ఇంకా అరుస్తోంది మాలతి.

కరుణాకర్ చటుక్కున బెడ్ మీద కూర్చుండి ఆమె నోటిని చేత్తో అదిమి పట్టుకున్నాడు. మాలతి గింజుకుంది. అతడి చేతిని విదిలించుకోవాలని ప్రయత్నించింది.

"అరవకు! చుట్టుపక్కల వాళ్ళు మన వైపే చూస్తున్నారు! అసహ్యంగా ప్రవర్తించక! బాబు గురించి తగాదా పెంచి అది కాస్తా అబార్షన్‌కి ముడి పెడ్తున్నావు! ఇది నీకేమైనా బాగుందా?"

మాలతి తల అడ్డం తిప్పింది.

"అయితే వినవా? నీ మాటే నీదా? ఈ ఒక్కటే వుంచుకో; ఇక మీదట వద్దు... చెబు

తున్నాను కదా!''

"హ్హా! హ్హా!"

కరుణాకర్ తెప్పరిల్లాడు చుట్టూ కోర్ట్ వాతావరణం!

లాయర్ సౌజన్య వాదన యింకా కొనసాగుతోంది.

"యువరానర్! చాలాకాలం పాటు పథకం వేసి తన భార్యను హత్య చేశాడు. కోల్డ్ బ్లడెడ్ మర్డర్! సమాజంలో ముద్దాయి వంటి పురుష పుంగవులు అబలలైన స్త్రీ జాతిని మట్టుపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. కోర్ట్‌వారు న్యాయాన్యాయాలు విచారించి హంతకుడిని ఐ. పి.పి. 302 సెక్షన్ క్రింద శిక్షించమని కోర్ట్ వారిని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.." అని లాయర్ సౌజన్య తన వాదం ముగించి సీట్లోకి వెళ్ళి కూర్చుంది.

బల్లమీద గ్లాసుతో మంచి నీళ్ళు తాగుతోంది సౌజన్య.

ఆమె వైపే చూపులు నిలబెట్టాడు కరుణాకర్.

* * *

డిటెక్టివ్ శిరీష్ కారు దిగి మేడ ముందుకు నడిచాడు.

అప్పటికే మేడ ముందు పోలీసు జీపు ఆగి వుంది. మేడ ముందు భాగంలో జనం గుమిగూడుతున్నారు. పోలీస్ కానిస్టేబుళ్ళు జనాన్ని అదుపులో పెట్టలేకపోతే మాత్రం వాళ్ళంతా మేడ లోపలికి చొచ్చుకుంటూ వెళ్ళిపోయి మెట్ల కిందపడి వున్న మాలతి శవాన్ని చూసి వుండేవారు.

"రాత్రంతా భార్యభర్తలకు తగువయిపోయింది!" ఒకతను గుసగుసలాడడం డిటెక్టివ్ శిరీష్ చెవుల్లో పడింది. ఓరకంట అతడ్ని చూసి గుర్తుపెట్టుకుని లోపలికి వెళ్ళాడు.

పోలీసుల ప్రాథమిక దర్యాప్తు మొదలై చాలా సేపయిపోయింది.

శవానికి ఫోటోలు తీయడం, శవం పడివున్న స్థలం వర్ణనలు రాసుకోవడం, పోలీస్ సర్జన్ ప్రాథమికమైన శవపరీక్ష ముగించుకోవడం,, రిగర్ మార్టిస్ గురించి అంచనా వేసుకోవడం, వేలిముద్రల పాద ముద్రల సేకరణా జరిగిపోయాయి.

క్రైం బ్రాంచి ఇన్‌స్పెక్టర్ మెల్లగా డిటెక్టివ్ శిరీష్‌ను సమీపించి "ఆలస్యంగా వచ్చారు మిస్టర్

తండ్రి: ఎక్కడికి వెళ్తున్నావురా?

కొడుకు: ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి నాన్నా, కార్డు రిన్యూ చేయించుకోవాలి.

తండ్రి: అలాగా, నా కార్డు కూడా తీసుకు వెళ్లు.

— 'బంటి' (మద్రాసు)

శిరీష్! ఎనీహౌ, శవం చూసి మీ అభిప్రాయం చెబుతారా?" అన్నాడు

మాలతి శవం వద్ద నిలబడ్డాడు డిటెక్టివ్ శిరీష్.

చివరి మెట్టుకు దగ్గరలో పడివుంది మాలతి. మెట్ల మీద నుంచి దొర్లుకుంటూ మొగ్గలు వేసుకుంటూ దొర్లిపోయిన సూచనగా ఆమె శరీరం మీద చిన్న చిన్న గాయాలయాయి. దుస్తులు అస్తవ్యస్తంగా చెదిరిపోయాయి. మొహంలో బాధాకరమైన భావనతో పాటు కళ్ళు పత్తికాయల్లా తెరచుకుని తెల్లబోయినట్టు చూస్తున్నాయి.

"ఆమె కళ్ళలో ఆశ్చర్యం వుంది! అన్నాడు డిటెక్టివ్ శిరీష్.

"కరెక్ట్! భర్తే తనను చంపగలడని పాపం మాలతి ఊహించలేదు!"

ఇన్‌స్పెక్టర్‌ను విడ్డూరంగా చూశాడు డిటెక్టివ్ శిరీష్.

"భర్త చంపినట్టు మీరెలా ఊహించగలిగారు?" అడిగాడు శిరీష్.

"లేకపోతే ఎవరు చంపుతారు? చిన్నపిల్లవాడా?" ఇన్‌స్పెక్టర్ చెయ్యి పై మెట్టు వైపు చూపించింది.

మూడేళ్ళ పిల్లవాడిని ఎవరో ముసలావిడ ఎత్తుకుంది. వాడు ఆమె భుజం మీద తలవాల్చి ఏడుస్తున్నాడు.

"అతడొక్కడేనా సంతానం? ఇంకా ఎవరైనా పుట్టారా?"

"లేదు. ఆమె యిప్పుడు గర్భవతి! మూడో నెల...!

"ముసలావిడ ఎవరు?"

"పక్కింటావిడ!"

"ఆవిడ తరచూ ఈ యింటికి వస్తూండే ఆవిడేనా?"

"అవును. మాలతికి బాగా ఆత్మీయురాలు."

మెట్లెక్కాడు డిటెక్టివ్ శిరీష్. ముసలావిడ కూడా ఏడుస్తోంది. అప్పుడు చూశాడు డిటెక్టివ్ శిరీష్.

పై మెట్టుకి దగ్గరలో వుంది మూడు చక్రాల సైకిలు.

ముసలావిడను ప్రశ్నించడం మొదలుపెట్టాడు శిరీష్.

మాలతి భర్త పేరు కరుణాకర్. అతడు రాత్రి భార్యను కొట్టాడట! అబార్షన్ విషయంలో భార్య భర్తలకు ఘోరమైన పోరాటం జరిగిందట. ఉదయాన్నే వెళ్ళిపోయి ఎప్పుడు తిరిగి ఇంటికి వచ్చాడో మాత్రం ఆమె చూడలేదుట! కాని ఏదో సమయంలో ఇంటికి వచ్చే వుంటాడట కరుణాకర్.

ఎవరికీ అనుమానం రాకుండా మెట్లమీద నుంచి పడిపోయి తల పగులకొట్టుకునే ఏర్పాటు చేసి వుంటాడట!

శవాన్ని ముసలావిడే మొదట చూసిందట!

ఆవిడ చూసేటప్పటికి మాలతిలో చైతన్యం ఆగిపోతూ కనిపించిందట!

దుస్తులు సవరించాలనిపించి కూడా ఎందుకైనా మంచి..దని ఆగిపోయిందట!

డిటెక్టివ్ శిరీష్ తలపంకించాడు.

మూడు చక్రాల సైకిలు గురించి ఏర్పడిన తగాదా గురించి కూడా మూసలావిడ చెప్పుకు వచ్చింది.

కరుణాకర్ గొల్లున ఏడుస్తూ ఇంట్లోకి వచ్చాడు.

శవం వద్దకు వెళ్ళకుండా చుట్టూ వెతుక్కుంటున్నాడు.

భార్య శవాన్ని చూసి తట్టుకోలేని పరిస్థితిలో కరుణాకర్ వున్నట్టు కనిపించాడు. మెట్ల.. ప్రక్కనుంచి పైకివెళ్ళి బాబును అందుకున్నాడు. బాబు కెవ్వున ఏడుస్తూ తండ్రిని వాటేసుకున్నాడు.

డిటెక్టివ్ శిరీష్ చాటుకు తప్పుకుని ఇద్దరినీ గమనిస్తున్నాడు.

తండ్రి గుండెల్లో తలవాల్చి మరీ ఏడుస్తున్నాడు బాబు. ఆధారం కోసం వెతుక్కునే [illegible] చేతులతో తండ్రిని తడుముకుంటున్నాడు.

"అరెస్ట్ దట్ మర్డర్ కమ్ యాక్టర్!" అరిచాడు క్రైం బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్.

డిటెక్టివ్ శిరీష్ వారించబోయి ఆగాడు.

* * *

తన వాదన ఎలాంటి ప్రతిస్పందన కలిగిం

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

చిందో ఒకసారి కోర్ట్ హాలంతా పరిశీలించింది లాయర్ సౌజన్య.

'హంతకుడికి శిక్ష పడవలసిందే!'

'మరీ అంత కిరాతకంగా కట్టుకున్న పెళ్ళాన్ని చంపెయ్యడమా?'

డిటెక్టివ్ శిరీష్ ప్రేక్షకులను తప్పించుకుంటూ జడ్జిగారి ఆసనంవైపు వెళ్ళాడు.

న్యాయమూర్తి తీర్పు చెప్పడానికి సిద్ధపడబో యేవాడు కాస్తా ఆగిపోయాడు. డిటెక్టివ్ శిరీష్ ముద్దాయి కరుణాకర్ తరపున వకల్తా సమర్పిం చాడు.

"హంతకుడెవరో చెప్పమంటారా యువరా నర్!' అడిగాడు శిరీష్.

కరుణాకర్ బోనులోంచే విస్మయంగా చూశాడు. తరువాత చెప్పవద్దన్నట్టు చేతులు జోడించాడు.

అయినా శిరీష్ ఆగలేదు.

ఇదీ కథ.

మాలతిని నిజంగా కరుణాకరే హత్య చేశాడా?

లేదా మాలతి ఆత్మహత్య చేసుకుందా?

ఆధారం కోసం వెతుక్కునే వాడిలాగా బాబు తండ్రిని ఎందుకంత బలంగా కావిలించుకుని అల్లల్లాడిపోయాడు? హంతకుడెవరో అతడికి తెలుసా? పై మెట్టు వద్ద మూడు చక్రాల సైకిలు వుండడానికి కారణమేమిటి? కరుణాకర్ కోర్టులో ప్రవర్తించిన తీరుకు అర్థమేమిటి?

తన మూడు చక్రాల సైకిలుమీద తల్లి వ్యతిరేక దృక్పథం కలిగి వుండడం బాబుకు కసిరేపింది. తల్లి మెట్లు దిగబోతుండగా మూడు చక్రాల సైకిలు తొక్కుకుంటూ వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ఆమె పడిపోవడం ఆమె మరణానికే దారి తీయగలదని తను మాతృవిహీనుడినైపోతానని ఆ పసివాడికి తెలియదు. తెలిశాక ఆధారం కోసం వున్న తండ్రిని పట్టుకుని పాకులాడాడు.

కరుణాకర్ తన భార్యను చంపి వుంటే మెట్టుపై వున్న బాబుకి ఆ సంగతి తెలిసి వుండేది. అప్పుడు తండ్రిపట్ల అతడికి భయం వుండేది. తండ్రిని కౌగిలించుకుని రోధించడు. డిటెక్టివ్ శిరీష్ ఆ పాయింటే పట్టుకున్నాడు.

తాను చేసిందంతా తండ్రికి చెప్పాడు బాబు.

బాబును కాపాడుకోవడమే తండ్రి ధ్యేయం! చిన్నతనంలోనే మాతృహంతకుడనే ముద్ర తన బాబుకి రాకూడదని కరుణాకర్ తాపత్రయపడ్డాడు.

## శతఘ్ని సీరియల్ ముగింపు పోటీలో తృతీయ బహుమతి పొందిన వ్యాసం

### విల్సన్ చెప్పిన కథ

స్వంత అక్క కాకున్నా తనకీ తోబుట్టువుతో సమానమైన పార్వతి నుంచి కన్నీళ్ళతో వీడ్కోలు తీసుకుని కదిలాడు విల్సన్

అతనికి తెలుసు—తన జీవితం మహా అయితే గంటా రెండు గంటలు! ఏ దేముడో కాపాడితే ఒక రోజు! అంతే! అంతకు మించి కొనసాగేందుకు వీల్లేదు! వీలు కానివ్వరు మారణాయుధాలతో వీధి వీధినా పొంచివున్న బ్రహ్మాజీ అనుచరులు.

అంతేనా? తనిలా చావవలసిందేనా? చేయని తప్పుకి, కృష్ణని బలిగొన్న కిరాతకులెవరో తెలుస్తూన్నా, లోకానిక వెల్లడి చేయకుండా ఎందుకు చావాలి తను?

తప్పించుకోవాలి. ఎలాగైనా సరే! ఎంత శ్రమయినా పడి తను తప్పించుకుని యీ రాక్షసుల గుట్టు లోకానికి వెల్లడి చేయాలి. ఎలాగూ చచ్చే వాడికి భయమెందుకు? కనీసం చావుని వాయిదా వేసి శక్తి యుక్తులన్నీ వుపయోగించి కృష్ణ 'ఆత్మాహుతి' వెనుక రాజకీయ గూండాల్ని పట్టి యిచ్చి మరీ—చావాలి

నిమిషాల మీద విల్సన్ ఆకారం మార్చుకున్నాడు. కాలేజీలో ఫాన్సీ డ్రస్ కాంపిటీషన్లలో తనను కొట్టే వారెవరూ లేరు. ఆ పరిజ్ఞానంతో కాలు విరిగిన మతిలేని బిచ్చగాడయ్యాడు. జీబురు గడ్డంతో పీలికలైన మాసిన బట్టల్లో కుంటుకుంటూ పడుతూ లేస్తూ విరిగిన చేతికర్రని కత్తిలా తిప్పుతూ నడిరోడ్డున ఇష్టం వచ్చినట్టు వాగుతూ ఊగుతూ పోతున్నవాడు విల్సన్ అని ఆ క్షణాన ఎవరూ అనుమానించలేదు.

మెయిన్ రోడ్డు మీద మలుపు తిరిగి వస్తున్న కారుని చూడనట్లు నటిస్తూ అడ్డం పడ్డాడు. కారులోని లక్షాధికారి బూతులు తిడుతూ ట్రాఫిక్ కానిస్టేబుల్ మీద కూడా విరుచుకు పడ్డాడు. పోలీస్ మతిలేని వాడు, కుంటి వాడన్న కనికరం కూడా లేకుండా విల్సన్ రెక్క పుచ్చుకుని లాక్కుని వెడుతూ లాఠీతో ఎడా పెడా వాయిస్తూ "బొక్కలో ఏస్తాను..." అంటూ దండకం అందుకున్నాడు.

* * *

పథకం పారినందుకు తృప్తిగా నిట్టూర్చాడు విల్సన్. ముందు కష్టడీతో రక్షణ దొరికింది. ఇప్పుడు ఎవర్ని కలవాలి? విలేకరిగా త్యాగి ప్రతిభ తెలుసతనికి. కానీ ఇప్పుడు ఆ పేరు వుచ్చరించడం ఇద్దరికీ ప్రమాదం. రాత్రంతా సరైన ప్లాన్ తట్టలేదు.

తెల్లవారింది. తెల్లవారుతూనే పోలీస్ స్టేషన్ ఎస్సై బూతులతో దడదడ లాడుతోంది. అర్థ రాత్రి సౌందర్యని బలవంతంగా నిరాహార దీక్షా శిబిరం నుంచి ఆస్పత్రికి తరలించారు. రాత్రంతా అటు రాజకీయ గూండాలతో, ఇటు యూనివర్సిటీ విద్యార్థులతో వేగలేక సతమతమై ఆ బాధంతా స్టేషన్‌లో గుమ్మరిస్తున్నాడతను. విషయం విన్న విల్సన్ మెదడులో మెరుపైంది ఓ ఆలోచన.

ఫలితం...అనుకున్నట్టే జరిగింది...గట్టిగా వినిపిస్తున్న విల్సన్ పిచ్చి ప్రేలాపనలతో చిరాకెత్తిపోయిన ఎస్.ఐ. "వాడ్ని బయటకు ఈడ్చుకు రండి" అని పురమాయించాడు. జేబులో అయిదు వందలు పైచిలుకు వున్నందుకు సంతోషిస్తూ, కానిస్టేబుల్స్ ధాటికి ఎస్.ఐ. ముందు బోర్లాపడిపోయాడు విల్సన్. వెకిలిగా నవ్వుతూ నిలుచున్న అతని తీరు చూసి క్షణాల్లో పిచ్చి వాడిగా నిర్ధారించుకుని జేబులు వెతకమన్నాడు ఎస్.ఐ. పోలీసులు బీడీలకట్ట ఒకటి, డబ్బు తీశారు. బీడీలు పోలీసులిద్దరికీ పంపకమై, డబ్బంతా జేబులో దోపుకున్న ఎస్సయిబాబు కరుణా సముద్రుడిలా నవ్వుతూ, "ఈడ్ని ఆస్పత్రికిడ్చెయ్యండి" అని ఆర్డరిచ్చి టీ పీల్చడంలో మునిగాడు.

రాత్రి పది గంటలవేళ విల్సన్ని ఆస్పత్రి ప్రాంగణంలో వదిలించుకుని బీటుకి వెళ్ళారు. అయిదూ పదీ అవసరమైన చోటల్లా యిచ్చుకుంటూ అర్థ రాత్రి సౌందర్యని వుంచిన వార్డుకి వెళ్ళాడు విల్సన్ రెండు గంటలపాటు మార్చురీ వెనక మసక వెలుతురులో రాసిన కృష్ణ విషాదాంతం వెనుక పైశాచిక గాథని సౌందర్యకి చేర్చగలిగాడు.

ఇంక ఫరవాలేదు...తనెమైనా...ఒక కృష్ణ...ఒక విల్సన్...ఒక మున్నీ బలి అయినా—రాష్ట్రాన్ని స్వార్జితంగా భావిస్తూ దమన కాండని దారుణంగా అమలు చేస్తూ ఊరి సొమ్ము మూకుమ్మడిగా దోచుకోవాలనుకుంటున్న దుష్టులకి భరత వాక్యం పలుకుతుంది తను రాసిన వాఙ్మూలం... అనుకుంటూ వడివడిగా చీకటిలో కలిసిపోయాడు విల్సన్.

— పి.వి. లక్ష్మి, విశాఖపట్నం

నగదు బహుమతులు అందజేస్తున్నవారు

మధుప్రియ పబ్లికేషన్స్, మాచవరం, విజయవాడ—4